

19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,13 జనవరి 2026

8 పేజీలు


# సంక్రాంతికి అంతా సిద్ధం!

**- 3 రోజులు అన్ని చోట్ల కోడి పందాలు - పేకాటకు ప్రత్యేక శిబిరాలు**
**- ఏలూరులో వైభవంగా జాతర - ఆర్భాటాలకు దూరం**



**ఏలూరు,సూర్య ప్రతినిధి :** తెలుగు ప్రజలు నిండుగా జరపుకునే పండుగ సంక్రాంతిరానే వచ్చింది.పట్నాలనుంచి పల్లెకు జనం క్యూ కడుతున్నారు. జాతీయ రహదారులు తెలంగాణ నుంచి వస్తున్న వాహనాలతోకి క్కిరిసాయి.వందలాది కుటుంబాలు చుట్టపు చూపుగా బంధువులు ఇళ్లకు చేరుకుంటున్నాయి.పల్లెలల్లో ఎటుచూసినా పండుగ సందడి.చాలా కాలంగా పండుగకు మీ ఊరుస్తాం అంటూ ఊరిస్తున్న స్నేహితులు కూడా హైదరాబాద్,డిల్లీ,విశాఖపట్నం,నల్గొండ, ముంబాయి, బెంగళూరు వంటి ప్రాంతాల నుంచి వచ్చేసారు. ఇప్పటికే హెూటల్స్, లాడ్జిలు, ప్రైవేట్ గెస్ట్‌హౌస్‌లును ముందుగానే బుక్ అయ్యాయి.అందుకే విజయవాడ రాజమండ్రి ప్రాంతంలో కూడా హెూటల్స్‌లో ప్రత్యేక అతిధిలు నెల ముందే రూమ్‌లు బుక్ చేసుకున్నారు. ఇప్పటికే భీమవరం, పాలకొల్లు, నరసాపురం వంటి ప్రాంతాలలో అతిధులుకు ప్రత్యేక ' బస ' ఏర్పాట్లు చేశారు. ఖరీదైనా మద్యం, ఆహారం, ఇతరత్ర అన్నీ సమాకూర్చారు. అతిధులు గా వచ్చే మహిళలకు స్వంత ఇళ్ల లో తమతో బాటే అతిద్యం ఇస్తున్నారు.ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు తనకున్న రాజకీయ స్నేహితులు, ముఖ్య అధికారులకు సంక్రాంతి ప్రత్యేక 'గిఫ్ట్ 'అందచేశారు.ఇప్పటికే రాజకీయంగా విలక్షణ నాయకుడు,ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాత్రం తన నియోజకవర్గం పరిధిలో ఏడాది కాలంగా వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయిన 4,800 వ్యక్తుల కుటుంబాలకు పండుగ సందర్భంగా ఉదారత చూపారు. నేరుగా ఆయా కుటుంబాలకు ప్రత్యేకంగా తయారు చేసిన పిండివంటలు స్పెషల్ ప్యాక్ కుదుగ్గిరాలలో తనఇంటివద్ద అందచేసిఅందరిమన్ననలు అందుకున్నారు.

– కొక్కోరోకో... సంక్రాంతి అంటేనే అందరిని ఆకర్షయించేవి కోడి పందాలు.అందుకే దాదాపు 9 రాష్ట్రలనుంచికోడిపందేలు తిలకించేం దుకు వందలది మంది ఏలూరు,

- తరువాయి 2లో..

# ఈ నెలాఖరులోగా నిధులు వినియోగించాలి

**– మంత్రులు,కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లు,ఎస్పీలతో సీఎం వీడియో కాన్ఫరెన్స్**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అమరావతిలోని రాష్ట్రసచివాలయంలో సోమవారం మంత్రులు, కార్యదర్శులతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమీక్షాసమావేశం నిర్వహించారు. జీఎస్డీపీ, 10సూత్రాలు, కేంద్ర పథకాల అమలు, పబ్లిక్ ప్రైవేట్ పార్టీనేర్షిప్ కింద పెట్టుబడులప్రతిపాదనలు, ఆర్టీజీఎస్,పట్టాదారుపాస్ పుస్తకాలు పంపిణీ, ఉపాధిహామీ పథకం,తదితర అంశాలపై మంత్రులు, కార్యదర్శులతో కలిసి జిల్లాకలెక్టర్లు,ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సీఎం సమీక్షించారు.ఈసందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ జిల్లాలలో మంజూరైన ప్రాజెక్ట్ పనులను వేగవంతంగా పూర్తిచేసేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వివిధ పథకాలకు మంజూరుచేసిన నిధులను ఈ నెలాఖరులోగా

- తరువాయి 2లో..

# విబిజి రామ్ జి 'తో వికసిత్ భారత్

- దళారుల ప్రమేయం లేకుండా జియో
- ట్రాకింగ్‌తో పారదర్శకంగా అమలు
- కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వెల్లడి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** గ్రామీణ ఉపాధి రంగాన్ని ఆధునికీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన వీబీ–జిరామ్‌జి (వికసిత్ భారత్ –గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్–(గ్రామీణ్) చట్టం గ్రామీణ పేదల జీవితాల్లో సమూల మార్పులు తీసుకువస్తుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ధీమా వ్యక్తం చేశారు. భీమవరంలోని నరసాపురం పార్లమెంట్ బీజేపీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 22 డిసెంబర్ 2025న చట్టరూపం దాల్చిన వీబీ –జి రామ్ జి బిల్లుపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.గతంలో మహాత్మా

- తరువాయి 2లో..

# గ్రామాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు పెద్ద ఎత్తున పెంచాలి

**- శాసనసభ ఉపసభాపతి కనుమూరి,జిల్లా కలెక్టర్ నాగరాణి**

**కాళ్ల,మేజర్‌న్యూస్ :** కాళ్ల మండలం పెదఅమీరం పంచాయతీ లేఔట్‌లోని 25సెంట్లు ఖాళీస్థలంలో డ్వామాఆధ్వర్యంలోసోమవారం ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ నిధులురూ.2.52లక్షల వ్యయంతోపల్లెవనం అకీరా మియావాకి అల్ట్రా హైడెన్సిటీ బ్లాక్ ప్లాంటేషన్‌అభివృద్ధికి రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ

- తరువాయి 2లో..





# జిల్లాలో కోడి పందాలు, జూద క్రీడలు నిషేధం



**- హైకోర్టు ఉత్తర్వులు కచ్ఛితంగా పాటించకపోతే కఠిన చర్యలు**
**- టోల్ ఫ్రీ 18002331077 నెంబర్‌తో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో కోడి పందాలు జరగకుండా పటిష్టమైనచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో కోడిపందాలు ,బెట్టింగులు నిర్వహించుట, ప్రోత్సహించుట, పాల్గొనుట చట్టవిరుద్ధమని, జిల్లాలో ఎవరైనా కోడిపందాలు,గుండాట, బెట్టింగు లు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలోఎక్కడాకోడిపందాలు, గుండాట, బెట్టింగులు జరగకుండా పోలీసు, రెవిన్యూ అధికారులు గట్టినిఘాపెట్టాలన్నారు. ఉత్తర్వులను అతిక్రమించినచోసంబంధిత చట్టముల ప్రకారం కేసులు నమోదు చేసి శిక్షించడం జరుగుతుందన్నారు.ఏలూరు జిల్లాలో ఎక్కడైనా కోడి పందాలు,గుండాట,బెట్టింగులు నిర్వహి స్తున్నట్లు ఎవరైనా గుర్తిస్తే, సదరు సమాచారా న్ని జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌టోల్ ఫ్రీనెం. 18002331077 తెలియజేయాలని,సదరువిషయంపైతీసిన ఫొటోలు, వీడియోలనువాట్సాప్ నెం.94910 41428కు పంపవలసిందిగా ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# సాంప్రదాయ పండుగలు సంతోషంగా జరుపుకోవాలి







**–జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు**

**ఏలూరు, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరై వేడుకలకు మరింత శోభ చేకూర్చారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సాంప్రదాయ పద్ధతిలో ముగ్గుల పోటీలు,భోగి మంట,పిల్లలకు భోగి పళ్ళు పోయడం వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసి సంక్రాంతి పండుగ ప్రత్యేకతను అందరికీ గుర్తు చేశారు.

అదేవిధంగా గంగిరెద్దులు, హరిదాసులు, కోలాటం వంటి జానపద కళారూపాలను ప్రదర్శింపజేసి పండుగ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మలిచారు.

ఈ సందర్భంగా జిల్లాపరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ సంక్రాంతి మన తెలుగు వారికి పెద్దపండగన్నారు. ఈ వేడుకల్లో ఏపీ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ,కో–ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం.ఆర్ పెదబాబు , ఏఎంసీ చైర్మన్ మావిళ్లపల్లి పార్థసారధి , జడ్పీటీసీ సభ్యులు, జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యం : సొసైటీ అధ్యక్షులు వేదవ్యాసశాస్త్రి



పెనుగొండ, మేజర్ న్యూస్: ఆచంట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఆంధ్రప్రదేశ్ శాసనసభ హక్కుల కమిటీ చైర్మన్,మాజీ మంత్రి,శాసన సభ్యులు పితాని సత్యనారాయణ ఆదేశాల మేరకు రైతులు సంక్రాంతి పండుగను ఆనందంగా గడపాలనే ఉద్దేశంతో పెనుగొండ వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) పరిధిలో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులకు 3 శాతం వడ్డీ రాయితీ మంజూరు చేశారు. 2022––2023 సంవత్సరాలకు సంబంధించిన రుణాలపై ఈ రాయితీ అమలు చేస్తూ పెనుగొండ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ వద్ద రుణాలు తీసుకున్న 169 మంది రైతులకు శుక్రవారం వడ్డీ రాయితీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ డైరెక్టర్లు వేంద్ర మురళి, కానూరి వెంకట సత్యనారాయణ, సీఈవో సూర్నీడి పవన్ రంగ సాయి తదితరులు పాల్గొని రైతులకు రాయితీలను అందజేశారు. వడ్డీ రాయితీ అందుకున్న రైతు సోదరులు, సోదరీమణులు శాసనసభ్యులు పితాని సత్యనారాయణకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రదర్శనకు అర్హత పొందింన సుజయ్ కృష్ణ కార్టూన్

**ఏలూరు, మేజర్ న్యూస్.** “ఫ్లేమింగో ఫేస్టివలు–సూళ్లూరుపేట తిరుపతి జిల్లాలో జరిగిన కార్టూన్స్ ప్రదర్శనలో ఎం.జె.సుజయ్ కృష్ణ కార్టూన్: ‘ఫ్లేమింగో ఫేస్టివల్“లో ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టలసంఘం సమర్పణలో, మండల విధ్యా,పర్యాటక శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యంగ చిత్ర కళా ప్రదర్శనలో ఏలూరుకు చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ ఎం.జె.సుజయ్ కృష్ణ గీసిన కార్టూన్ ప్రదర్శనకు అర్హత పొందింది. వివిధ పదర్శనలతో పా టుగా ఉభయ తెలుగు రాష్ట్రల నుండి 100 కార్టూన్స్ పదర్శనకు ఉంచారు. వాటిలో ఎం.జె.సుజయ్ కృష్ణ కార్టూన్ పలువురిని ఆకట్టుకుంది.

# ఈ నెలాఖరులోగా నిధులు వినియోగించాలి

మొదటిపేజి తరువాయి

వినియోగించాలన్నారు. ఏలూరు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడలతో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ కె.శ్రీహరి,సిపిఒ వాసుదేవరావు,ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ .భానుప్రతాప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి .జె.అమృతం,డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్,సహకార శాఖాధికారి ఆరిమిల్లి శ్రీనివాస్, వ్యవసాయాది. కారి హబీబ్ భాషా,ఆర్టీసీ ఆర్ ఎం. షబ్నమ్, ఏపీఎస్పీడీసీఎల్ సాల్మన్ రాజు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ధర్మ పరిరక్షణకు కృషి చేయండి : ఎమ్మెల్యే బొలిశెట్టి

**పెంటపాడు,మేజర్ న్యూస్;** దేవాలయ పాలకవర్గ సభ్యులు హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ కోరారు. పెంటపాడు మండలం,పడమర విప్పరు గ్రామంలో ఉమా రాజేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం సోమవారం జరిగింది.ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా తల్లాప్రగడ రాజేశ్వరరావు మరో 9 మంది సభ్యులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో దైవం పట్ల భక్తి విశ్వాసాలు పెంపొందే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. హిందూ సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, భావితరాలకు హైందవ ధర్మా న్సత్యాన్ని తెలియ జేయాలని కోరారు. ఆలయ కమిటీ చైర్మన్ తల్లాప్రగడ రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిస్వార్ధంగా పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కట్టుపోయిన వెంకటలక్ష్మి, పుల్ల బాబి, కట్టిపోయిన కృష్ణ ప్రసాద్,జనసేన నాయకులు గంటా సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు కిలపర్తి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతికి అంతా సిద్ధం!

మొదటిపేజి తరువాయి

భీమవరం, పాలకొల్లు, జంగారెడ్డి గూడెం, తాడేపల్లిగూడెం, ఉండి,నరసాపురం తణుకు ప్రాంతాలకు చేరుకోవడం ఆరంబ మైంది.ఆదేశాలు ఉన్నా.. చాలా చోట్ల పందెం బరులు వెలిసాయి. సంప్రదాయం పేరిట పండుగ మూడు రోజులు వం దల కొలది పందాలు వేస్తారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లో సగటున ఓకో నియోజకవర్గం పరిధిలో 300 నుంచి 500 వీటిలో పెద్ద పందెం బరులు అర డజనుకు తక్కువ ఉండవు. ఏక మొత్తం గా పండుగ మూడు రోజులు 80 కోట్లు చేతులు మారతాయి. తాడేపల్లిగూడెంలో ‘కోటి రూపాయలు’ పందెం ఓ రికార్డు.

**పేకాట..పేకాట–** పండుగలో పోలీస్‌లు డేగ కళ్ళు వేసినా పేకాట మాత్రం పెద్ద ఎత్తున సాగించేందుకు సిద్ధం అవుతున్నారు. పందెం బరులు వద్ద పందేలుతో పాటు లోన–బయట పేకాట కు రెడీ అవుతున్నారు. ఎలాగూ బరులు వద్ద గుండాట ఉండనే ఉంటుంది. ఇంకో విచిత్రం ఏమిటంటే... పిల్లల కు పండుగ మామూలు కింద 5 వందలు నుంచి 10 వేల వరకు పెద్దలే ముట్టచేబుతారు.

– ఏలూరు ఈసారి... ఏలూరు నగర వాసులు ఈసారి సంక్రాంతి కి కాస్త దూరం. ఎందుకంటే తూర్పు వీధి, పడమర వీధి, దక్షణపు వీధి, పవర్ పేట,తంగేళ్లమూడి ప్రాంతాల్లో గంగాణమ్మ జాతర జరుగుతుంది. ఈ కారణం గాపండుగ పబ్బం ఉండదు. జాతరకు దూరంగా ఉన్న వారే సంక్రాంతి చేసుకుంటే మిగిలిన వారంతా ఈ నెల 25,26 తేదిలు వచ్చే ఫిబ్రవరి 1,2 జాతరలుకు తమ బంధువులును పిలిచి సంప్రదా యం పాటించి.. మొక్కులు చెల్లించుకుంటారు.

## గ్రామాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు పెద్ద ఎత్తున పెంచాలి

మొదటిపేజి తరువాయి

నాగరాణి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెనరామరాజు మొక్కలు నాట ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ ఉపసభాపతి రఘు రామ కృష్ణంరాజు మాట్లాడుతూ నానాటికీ పచ్చదనాన్ని కోల్పో తున్న పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలను పెద్ద ఎత్తున పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దీనిలో భాగంగా నేడు పెదఅమీరం పంచాయతీ లేఅవుట్లో 25 సెంట్లు స్థలం నందు ఎన్ఆర్జిఎస్ నిధులతో 646 మొక్కలను నాటి మియావాకి ఫారెస్ట్ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగింద న్నారు. లేఅవుట్ నందు సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి డాక్టర్ కె సిహెచ్ అప్పారావు, ఏపీడి పి.సుజాత, ఎంపీడీవో జి.స్వాతి, పంచాయతీ సెక్రటరీ కె.నాగేంద్ర కుమార్,జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ జుత్తిగ నాగరాజు, పాలకోడేరు సహకార బ్యాంకు చైర్మన్ కొత్తపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## విబిజి రామ్ జి ‘తో వికసిత్ భారత్

మొదటిపేజి తరువాయి

గాంధీపేరుతో ఉన్న పథకంలో భారీగా నిధులు పక్కదారి పట్టాయ ని,అది జాతిపిత సిద్ధాంతాలకు అవమానమని శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గాంధీ పేరును ఓటు బ్యాంకు కోసం వాడుకుంటే, మోదీ ప్రభుత్వం ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసంఈపథకాన్ని ఆధునీకరించింది అని ఆయన అన్నారు.కొత్తగా ప్రవేశపెట్టిన జియో ట్రాకింగ్ విధానం ద్వారా దళారుల ప్రమేయం లేకుండా క్షేత్రస్థాయిలో పనులు పక్కాగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు రైతులు, కూలీల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ పథకంలో కీలక మార్పులు చేశామని మంత్రి తెలిపారు. గతంలో ఉన్న 100 పని దినాలను 125 రోజులకు పెంచడం ద్వారా పేదలకు అదనపు ఆదాయం కల్పించామన్నారు. అలాగే, పంటల కోత సమయాల్లో వ్యవసాయ కూలీల కొరత తలెత్తకుండా ఏడాదిలో 60 రోజుల పాటు పథకానికి విరామం ప్రకటించడం ద్వారా అటు రైతులకు, ఇటు కూలీలకు మేలు చేకూర్చేలా రూప కల్పన చేశామని శ్రీనివాస వర్మ చెప్పారు.– ఫిబ్రవరిలో ఆకివీడు – దిగుమర్రు హై వే టెండర్లు –ఆకివీడు –దిగుమర్రు (ఎన్ హెచ్ 165) జాతీయ రహదారి అభివృద్ధి పనులకు ఏడాది కాలంలోని అనుమతులు సాధించామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. సాధారణంగా జాతీయ రహదారుల నిర్మాణానికి పట్టే సమయం కంటే ఎంతో వేగంగా, కేవలం ఏడాది కాలంలోనే సర్వే పనుల నుంచి డీపీఆర్ సిద్ధం చేసే వరకు అన్ని దశలను పూర్తి చేశామని వెల్లడించారు.

# ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయం : ఎస్ఐ రాజారెడ్డి



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు శ్రీ మండవ రామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వారి కుమారుడు మండల శ్యాంసుందర్ రెడ్డి సహకారంతో వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఎస్ఐ రాజారెడ్డి అన్నారు. గత నాలుగు రోజులుగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండవ రామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో యువత కోసం నిర్వహిస్తున్న క్రికెట్, వాలీబాల్, షటిల్, కబడ్డీ, మహిళల కోసం ముగ్గులు, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్ ఆటల పోటీలు సోమవారంతో ముగిసాయి. ముగింపు సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ యర్నం సాయికిరణ్ అధ్యక్షతన జరిగిన బహుమతులు ప్రదానోత్సవం సభలోఎస్.ఐ రాజారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు మోడియం నాగమణి మాట్లాడుతూ సంక్రాంతి పండగను పురస్కరించుకొని యువతి యువకులు కోడిపందాలు జూదం వంటి అసాంఘిక కార్యకలాపాల వైపు వెళ్లకుండా ఉండేందుకు క్రీడ పోటీలు నిర్వహించాడం అభినందనీయం అన్నారు. అనంతరం మండలంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి మండల మొదటి ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులు కే. తరుణ్ అన్వేష్‌రాజ్ లకు నగదు ప్రోత్సాహాన్ని అందించారు.ముగ్గుల పోటీలో మొదటి బహుమతి మేఘనకు, ద్వితీయ బహుమతి సాయితేజకు, వాలీబాల్ మొదటి బహుమతి ఆసుపాక,ద్వితీయ బహుమతి మద్దిగట్ల షటిల్, మొదటి బహుమతి కుక్కునూరు,ద్వితీయ బహుమతి వేలేరుపాడు కబడ్డీ మొదటి బహుమతి మాధవరం, ద్వితీయ బహుమతి బంజరగూడెం క్రికెట్, మొదటి బహుమతి షాకిర్ కుక్కునూరు,ద్వితీయ బహుమతి మోహిద్దీన్ కుక్కునూరు,గిరిజన రేల డ్యాన్స్,ముగ్గులు, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్ తదితర పోటీలలో గెలుపొందిన విజేతలకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు, జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్,ములిశెట్టి జయంత్ డివైఎఫ్ఐ నాయకులు పూలదాస్ రమేష్,గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కాక ఆనంద్, సిఐటియు సీనియర్ నాయకులు మహబూబ్ పాషా,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేడిపల్లి బాబు,శ్లోక స్కూల్ యాజమాన్య సుజాత,న్యాయవాది సత్యవాణి, కోకో కంపిని ఉద్యోగి ప్రదీప్ బహుమతులు, నగదు అందించారు.

# ఇతర రాష్ట్రాల కేంద్రపాలిత ప్రాంతాల మద్యానికి అనుమతి లేదు

**- జిల్లా మద్య నిషేధ అబ్కారీ అధికారి**
**ఆర్.వి.ప్రసాద్ రెడ్డి**



**భీమవరం,మేజర్ న్యూస్:**సంక్రాంతి పండుగను బంధుమిత్రులతో కలిసి ఆనందంగా జరుపుకోవడానికి ఇతర రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రజలు పశ్చిమగోదావరి జిల్లాకు వచ్చేటప్పుడు వారు తమతో ఆయా ప్రాంతాల మద్యం తీసుకొని రావడం ఎ.పి ఎక్సైజ్ చట్టప్రకారం నేరం అని జిల్లా మద్య నిషేధ అబ్కారీఅధికారి ఆర్.వి.ప్రసాద్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈవిషయమై ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు నుండి వచ్చే వారికి సరైన అవగాహన లేకపోవడం వలన వారు అనేక ఇబ్బందులకు గురి అవ్వడం జరుగుచున్నది. ఎవరైనా అక్కడ నుండి వచ్చిన వారు అక్కడి మద్యంతో పట్టుబడిన యెడల వారిని ఎపి ఎక్సైజ్ చట్టప్రకారం అరెస్టు చేసి కేసు నమోదు చేయడమే కాకుండా ఆమద్యం రవాణాకు ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకుని జప్తు చేయడం జరుగుతుం దన్నారు. కావున జిల్లాకు వచ్చేవారు ఈ విషయం దృష్టిలో ఉంచుకొని అక్కడ నుండి మద్యం తీసుకు రావద్దని తెలిపారు.

ఇదేవిధముగా ప్రైవేటు బస్సు,టూరిస్ట్ బస్సు, ప్రైవేట్ టాక్సీ యజమానులు గుర్తుంచుకోవాలింది. ఎవరైనా డ్రైవర్లు, ప్రయాణికులు ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మద్యం రవాణా చేస్తూ పట్టుబడ నట్లయితే వారిపై కేసు నమోదు చేయడమే కాకుండా వాహనాలను కూడా స్వాధీన పరచుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్ : సిఐ వెంకటేశ్వరరావు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దూరంగా ఉండి ఆటల పోటీలపై మక్కువ పెంచుకోవాలని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సంక్రాంతికి కోడి పందాలు పేకాట వంటి జూధ క్రీడల వైపు యువత వెళ్లడం వలన కేసులు బారిన పడతారని అన్నారు. సోమవారం గ్రామ పెద్ద చాట్రాతి భవాని శేఖర్, ఎస్సై క్రాంతి కుమార్‌తో కలిసి షటిల్ టోర్నమెంటును రిబ్బన్ కత్తిరించి ఆయన ప్రారంభించారు.

# కేంద్ర బర్జేటులో బీసీ సంక్షేమనికి రూ.5లక్షల కోట్లు

**- కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చెయ్యాలి**
**- రాష్ట్ర అద్యక్షులు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** రానున్న కేంద్ర బర్జేటులో బీసీ సంక్షేమనికి కులవృత్తులు చేతివృత్తులు సంచార జాతుల ఆర్థిక బలోపేతానికి ఐదు లక్షల కోట్లు విడుదల చెయ్యాలని అలాగే కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శేఖ కూడ తక్షణం అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము అని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ అన్నారు. జిల్లా మహిళ అధ్యక్షురాలు రోంగాల కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ముద్దాడ గణేష్ భవాని యాదవ్ ప్రసంగించారు.ఈ సందర్భంగా పట్టణ అద్యక్షులు ముక్కా సత్యనారాయణ మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఏర్పాటు చెయ్యాలి అన్నారు. జిల్లా మహిళ వర్కింగ్ అధ్యక్షురాలుగా ఏ.కనకదుర్గను. రాష్ట్ర కార్యదర్శిగా కోరుకొండ సుబ్బారావు.రాష్ట్ర కార్మిక విభాగ అధ్యక్షులుగా శిడగం రవి శేఖర్‌ని. నరసాపురం డివిజన్ మహిళ అధ్యక్షురాలుగా బూర్ల సుమిత్ర ని నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలుగా గుబ్బల లక్ష్మీకృష్ణని ఏకగ్రీవంగా జిల్లా యువజన విభాగం వర్కింగ్ అధ్యక్షులుగా గబ్బిడి నరసింహరాజు ( స్వామి ) ని. నియోజకవర్గ కార్మిక విభాగ అధ్యక్షులుగా అలిగి పాండురంగారావు (రంగబాబు )ని పట్టణ సహాయ కార్యదర్శిగా ఉప్పలపు శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో బీరక ప్రసాద్. వింజరపు శంకరం. నియోజకవర్గ మహిళ ప్రధాన కార్యదర్శి పాలవలస నాగ విజయలక్ష్మి.. పట్టణ మహిళ ప్రధాన కార్యదర్శి ఇస్సాకు నాగలక్ష్మి.. పట్టణ కార్యదర్శి బుడి శ్రీనివాసరావు.. వివిధ కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**- సిపిఎంఏను కోరిన ఎమ్మెల్యే రోషన్ కుమార్**





**అమరావతి/జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** చింతలపూడి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలం టూ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సోమవారం రాష్ట్ర సచివాలయ పరిధిలోని సిఆర్.డిఏ కార్యాలయంలోని సిడిఎంఏ సంపత్ కుమార్,డిప్యూటీ సిడిఎంఏ అనురాధ కలిసి విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఇన్స్పెక్టర్ డెవలప్మెంట్ సగంలో నిలిచిపోయిన సచివాలయాలు నిర్మాణం పూర్తి చేయటానికి తగిన నిధులు కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు తాటి అప్పారావు చిట్లూరి ధర్మరాజు,చిట్లూరి గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# గుర్వాయిగూడెం సొసైటీలో రూ.1 కోటి వరకు ఎరువుల అమ్మకాలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం 2025 ఏప్రిల్ నుండి 2026 వరకు ఎరువుల అమ్మకం రూ.1కోటి దాటిన సందర్భంగా సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. సొసైటీ 2026 క్యాలెండర్ జనసేన సీనియర్ నాయకులు, డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పారేపల్లి మణి బాబు,సభ్యులు ఉండవల్లి కేశవరావు,యడ్ల తేజస్వరరావు, సెక్రటరీ లక్ష్మీ హరిప్రసాద్,సేల్స్ ఉమెన్ యమునా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మణి బాబు మాట్లాడుతూ ఉన్నతాధికారులు, రైతులు,సొసైటీ ఉద్యోగుల సహకారంతో ఈ సొసైటీని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# కోడి పందాలు, జూద క్రీడలు నిషేధం : సిఐ కృష్ణ కుమార్



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** హైకోర్టు ఉత్తర్వులనుసరించి ఈ నెలలో నిర్వహించే సంక్రాతిలో కోడి పందాలు, జూద క్రీడలు నిషేదించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.కృష్ణ కుమార్ తెలిపారు. దీనిపై సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అయన మాట్లాడారు. ప్రస్తుతం జరుపుకునే సంక్రాతి పండుగలో ఎటువంటి అవంచనియా సంఘటనలు చోటుచేసుకున్న కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైకోర్టు ఉత్తర్వులు ఎవరైనా ఉల్లంగిస్తే చర్యలు తప్పవున్నారు.కోడికి కత్తి కట్టి పందేలు నిర్వహించడం, పేకాట, గుండాట,పేకాట తదితర చట్టా విరుద్ధమైన పనులను చేసినవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇరగవరం సబ్ ఇన్స్పెక్టర్ జానా సతీష్, డిప్యూటీ తహిసీల్దార్ బయ్యే మాలతి, అసిస్టెంట్ శ్రీనివాస్, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులకు - ఉద్యోగులకు ఎస్‌టి కమిషన్ అండ





**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక గిరిజన భవన్ లో ఆదివారం నిర్వహించిన మూడంచెల సభలో ఎస్టీ వర్గాలకు చెందిన అధికారులకు- ఉద్యోగులకు కమిషన్ అండగా ఉంటుందని చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి స్పష్టం చేశారు.కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి, సభ్యులు పన్నర్సు వెంకటప్ప ,గొర్లె సునీత, కాకిలక్ష్మీలకు ఎస్టి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వారిని అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్, శాసనసభ్యులు బడేటి చంటి, ఆర్టీసీ విజయవాడ రీజియన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్ కిషోర్, తదితర అధికారపక్ష నేతలు, ప్రముఖుల సమక్షంలో సత్కార కార్యక్రమం ఘనంగా జరిగింది.తొలుత బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా సంయుక్త 2026 డైరీని ముఖ్య అతిథులు ఆవిష్కరించారు.ఏలూరుపరిసర ప్రాంతాల్లో ఏవిఆర్ విజ్ఞానకేంద్రం ప్రభుత్వపాఠశాల పిల్లలకు నిర్వహిస్తున్న ఉచిత ట్యూషన్ సెంటర్లలోని 200మందిఉత్తమవిద్యార్థులకు విద్యా ఉపకరణాలు బహుకరించారు.

**ఎస్టీ సంఘం ముఖ్య లక్ష్యం వంద శాతం అక్షరాస్యత** -180 సంవత్సరాల క్రితం పూణే నగరంలో మహాత్మ పూలే దంపతులచే ప్రారంభించిన అక్షరాస్యత ఉద్యమం నేటికీదేశవ్యాప్తంగా బహుజనులు కొనసాగిస్తున్నారని, వాస్తవానికి బహుజనుల అక్షరాస్యత సరాసరి కేవలం 60 శాతం మాత్రమే ఉందని,దీనిని100శాతానికి చేర్చడమే సంఘ లక్ష్యమని జాతీయ అధ్యక్షులు దేవరకొండ పేర్కొన్నారు.సంఘం రెండవ లక్ష్యం బహుజన వర్గాల నుంచి ఉత్తమమైన నాయకులను సమాజానికి అందించడం అన్నారు.

సంఘ నాయకుల సాలా భోగేశ్వరరావు, గంటి మల్ల, సత్తిబాబు దేవరకొండ సాంబశివరావు, దేవరపల్లి రత్నబాబు,రవి, సింగం త్రిమూర్తులు,మొగిలి ఆంజనేయులు, వల్లకవి శ్రీనివాసరావు,దేవరకొండ సుశీల, ఆవుల సునీత, రిటైర్డ్ ఎస్పీ శ్రీరామ రాజారావు, కృష్ణ రేఖ, దుర్గయ్య, అడ్వకేట్స్ ఏలూరు వెంకటేశ్వరరావు, మహేష్ ,చంద్రప్ప, తిమ్మసత్తి నాగేశ్వరరావు, గుడిపాటి నరసింహారావు, దేవరకొండ నాగమణి, నెరుసు నాగమణి, డివివి నరసింహారావు, తోత్తుకు శ్రీనివాసరావు, గేదెల సత్యం, దేవరకొండ సురేష్, హిమబిందు, శంకర్ శ్రీను, చక్రవర్తి, కొమ్మోజు శ్రీనివాసరావు, సొంగ మధు, వసంత కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వేదాంతపురంలో స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ పంచాయతీ కార్యక్రమాలు




**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్** పరిసరాల పరిశుభ్రత మా అందరి బాధ్యత, మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.చెత్త రహిత గ్రామపంచాయతీ లుగా మార్చేందుకు స్వచ్ఛభారత్ స్వర్ణాంధ్ర స్వచ్ఛత ఆంధ్ర వంటి వినోతన కార్యక్రమాలతో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని మండల ప్రజా పరిషత్అధికారి కే.కిరణ్ కుమార్ పేర్కొన్నారు.వేదాంతపురం గ్రామ పంచాయతీలో‘స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామ పంచాయతీ’ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారీ టి. శ్రీను. మాట్లాడుతూ ప్రజలు పొడి చెత్త,తడి చెత్త వేరువేరుగా పంచాయతీ కార్మికులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి సతీష్, ఎంఈఓ సురేష్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వేగవంతంగా పిజిఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ అర్జీల పరిష్కారం



**- వచ్చిన అర్జీలు 276 : డిఆర్ఓ వి.విశ్వేశ్వర రావు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారులతో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారితో పాటు ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ సిసి డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటిలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు మాట్లాడుతూ అర్జీలు 276 వచ్చాయని, రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి రెవిన్యూ క్లినిక్‌లు చక్కనివేదిక అని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అర్జీలు పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధపెట్టి పరిష్కారం చూపాలని అన్నారు. స్వీకరించిన ప్రతీ అర్జీకి చక్కని సమాధానంతో నాణ్యతతో పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో 28 మండలాలకు సంబంధించి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి,ఆయా మండలాలు తహశీల్దారులు, డిప్యూటీ తహశీల్దారులు, సర్వేయర్లు రెవిన్యూ క్లినిక్‌లు అర్జీలను స్వీకరించామని తెలిపారు.

**- పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలలో కొన్ని**

-చింతలపూడి మండలం ప్రగడవరం -జార్జిపేటకు చెందిన తాళ్ళూరి శ్రీనివాస రావు రాష్ట్ర ప్రభుత్వం సాయంతో ఇంటిని నిర్మాణం చేసుకున్నాను, ఇంటికి అనుకుని వ్యవసాయ విద్యుత్తు ట్రాన్స్ఫర్ పెట్టారు కాస్త జరిపించగలరని కోరారు, ముదినేపల్లిపల్లి మండలం శింగారాయపాలెం గ్రామానికి చెందిన వేదుళ్ళపల్లి సత్యవతి గ్రామకంఠంలో ఉన్నభూమి ఆక్రమణకు గురైంది, విచారణ చేసి నాభూమిని తిరిగి నాకు ఇప్పించాలని కోరారు, ద్వారకాతిరుమల మండలం కోడిగూడెంకు చెందిన బిరుదుగడ్డ మాణిక్యం నాకు ఉన్న కొద్దిపాటి పొలం నాకోడలు మాయమాటలు చెప్పి రిజిస్ట్రేషను చేయించుకుంది నాభూమిని తిరిగి ఇప్పించాలని కోరారు,జంగారెడ్డిగూడెం మండలం చిన్నవారిగూడెం గ్రామానికి చెందిన బండారు చంద్రమౌళి నా పట్టా భూమికి రక్షణ లేదు, నీటి పారుదలశాఖ వారు పట్టించు కోవడం లేదు నాకు పరిష్కారం చూపగలరు, రెవిన్యూ క్లినిక్ లు ద్వారా భూసేకరణ సంబంధిత సమస్యలు, ఆర్ఓఆర్ పట్టాదారు పాసుపుస్తకాలు, రీ సర్వేలో విస్తీర్ణం తేడాలు, ఇతర రెవెన్యూ సమస్యలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ మండలాలు తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు పేరుతో నిలువు దోపిడీ చేసిన వైసీపీ ప్రభుత్వం

**- 15ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుంది : ఎమ్మెల్యే రాధాకృష్ణ**



**తణుకు,మేజర్ న్యూస్ :** ఇంటి పన్ను, చెత్త పన్ను పేరుతో రాష్ట్ర ప్రజలను నిలువు దోపిడీ చేసిన దుర్మార్గమైన పాలన చేసిన గత ఐదేళ్ల వైయస్సార్సీపి ప్రభుత్వం అని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం ప్రజలు గమనించాలని కోరారు.తణుకు మండలం తేతలి గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ అనంతరం గ్రామ సర్పంచ్ సరైన క్రాంతి ప్రియ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఖాతాల్లో డబ్బులు వేసిన జగన్ మోహన్ రెడ్డి వివిధ పన్నుల రూపంలో తిరిగి లాక్కునేవాడని విమర్శించారు.బస్ చార్జీలు,విద్యుత్ చార్జీలు,నిత్యవసర వస్తువుల ధరలు పేరుతో ప్రజలను ఆర్థికంగా దోచుకునేవాడని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా విద్యుత్తు చార్జీలు తగ్గించిన ఘనత ఓటమి ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు.15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే అభివృద్ధి సంక్షేమం కొనసాగుతుందని చెప్పారు.

# ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల విజేతలు




**పోడూరు,మేజర్ న్యూస్:** పోడూరు మండలం జున్నూరు గ్రామంలో దేవళ్ల ప్రసాద్ ఇంటి ప్రాంతంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వరుసగా ఆరుగురు విజేతలుగా నిలిచారు. విజేతలైన కౌరు జలదుర్గా, పితాని ఓంకార విద్య, బొబ్బిలి ఇందు, నడికట్ల స్వాతి శ్రీలక్ష్మి, దొమ్మేటి రేవతి, కడలి స్వప్నశ్రీ లతో పాటు పాల్గొన్న వారందరికీ చీరలు, స్టీల్ క్యారేజీలు అందజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ గత 11సంవత్సరాలుగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంత్రి రామానాయుడు సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తూ మహిళలను ప్రోత్సహిస్తున్నార న్నారు. ఇటువంటి పోటీలు వలన మహిళల్లో ప్రతిభతో పాటు సృజనాత్మక వెలుగులోకి వస్తుందన్నారు. పోటీలో విజేతులైన ఆరుగురు భోగిరోజు పాలకొల్లు నియోజకవర్గ స్థాయిలో జరిగే ముగ్గుల పోటీల్లో అర్హత సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ నాగరాణితో సిపిఓ కె.శివ పార్వతి భేటీ



**భీమవరం,మేజర్ న్యూస్ :** ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా బాధ్యతలు చేపట్టిన కె.శివ పార్వతి సోమ వారం కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కె.శివ పార్వతి కి అభినందనలు తెలిపారు. వీరు రాష్ట్ర ముఖ్య ప్రణాళిక కార్యాలయం నుండి పదోన్నతి పై పశ్చిమగోదావరి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంలో అసిస్టెంట్ డైరెక్టర్ కంటిపూడి శ్రీనివాసరావు ఉన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలు సకాలంలో,నాణ్యతతో పరిష్కరించాలి



– అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ నాగరాణి

**భీమవరం,మేజర్ న్యూస్ :** సోమవారం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జిల్లాజాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి,డ్వామా పిడి డా.కె.సి.హెచ్అప్పారావు,జిల్లా వ్యవసాయశాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు,కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎస్.వెంకటేశ్వరరావు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలనుండి 211 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో పీజీఆర్ఎస్ ద్వారా 158 అర్జీలు, రెవెన్యూ క్లినిక్ ద్వారా 53అర్జీలు రావడం జరిగింది అన్నారు.ప్రజాసమస్యల పరిష్కారమేధ్యేయముగా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. అర్జీదారుడు పిజిఆర్ఎస్‌లో చేసుకున్న దరఖాస్తును ఆమోదించిన లేక తిరస్కరించిన సంబంధిత పిటిషన్ దారుడుతో మాట్లాడి కారణం తెలపాలి లేదా ఎండార్స్మెంట్ ఇవ్వాలి అన్నారు. అలా చేయకుండా ఎట్టి పరిస్థితుల్లో నూ పిటిషన్ క్లోజ్ చేయకూడదన్నారు.

– స్వీకరించిన ఫిర్యాదుల్లో కొన్ని –పాలకొల్లు మండలం వెలివెల గ్రామం గుమ్మాపు వెంకన్న తన రెండవ కుమారుడు ఆస్తిని తన పేరును వ్రాయమని మానసికంగా హింసిస్తూ దౌర్జన్యం చేస్తున్నాడు చర్యలు తీసుకుని రక్షణ కల్పించాలని కోరారు. పెనుమంట్ర మండలం మాముదూరు గ్రామం చిట్టిమల్లగరువు, పంపన కృష్ణ, నివాస గృహాలు మధ్య ఉన్న ఖాళీ స్థలంలో విపరీతమైన పిచ్చి మొక్కలు పెరిగి పాములు సంచరిస్తున్నాయి వాటి వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాళ్ల మండలం పెదఅమిరం గ్రామం నందమూరి వెంకటరత్నం 61 సంవత్సరాలు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. వీరవాసరం మండలం తోకలపూడి గ్రామం చామా వెంకటేశ్వరరావు సరిహద్దు స్థలంలో ఉన్న కొబ్బరి చెట్టు తన ఇంటి పైకి వాలి కొబ్బరికాయలు , ఆకులు పడటం వల్ల డాబా స్లాబు బీటలు పడుతున్నది గ్రామ సచివాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు స్లాబు పాడవడం వలన నష్టం జరుగుచున్నది, చర్యలు తీసుకుని చెట్టును తీసివేయాలని కోరారు. భీమవరం మున్సిపాలిటీ ప్రకాష్ నగర్, మన్నే సీతామాలక్ష్మి కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాను ఏటువంటి ఆదాయము లేదు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పీల్లేట్ ట్రిబ్యునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రూ.40లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే 'పత్సమట్ల'



**భీమడోలు,మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టటం, మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా చేసుకున్నట్లు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మండల కేంద్రమైన భీమడోలు నుంచి అంబరు పేట గ్రామపంచాయతీ పరిధిలోని వడ్లపట్ల ఆవాస ప్రాంతం వరకు రూ.40 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సిసి రోడ్డుకు సోమవారం అయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా తొలుత రోడ్లు, తర్వాత డ్రైనేజీలు, ఆపై తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభోత్సవం చేసిన రోడ్డు కారణంగా వ్యవసాయ ఆధారిత గ్రామాలుగా గుర్తింపు పొందిన వడ్లపట్ల, భీమడోలు దాని పరిసరాలు గ్రామాలకు చెందిన రైతులు తాము పండించిన వ్యవసాయ ఉత్పత్తులను సకాలంలో జాప్యం లేకుండా, మార్కెట్‌కు తరలించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రైతులు ,ప్రజలు సదరు రోడ్డు సేవలను వినియోగించుకోవాలని, రోడ్డును పాడు చేసే కార్య క్రమాలను అడ్డుకోవాలని, కోరారు. కార్యక్రమంలో భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి, గ్రామ అభివృద్ధి అధికారి,తనూజ, కూటమి నాయకులు డి పుల్లయ్య నాయుడు, రామిశెట్టి బుజ్జి గోపాల్, ఎం రామ తులసమ్మ, యుగంధర్ పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు







– బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బడేటి దంపతులు, మేయర్ నూర్జహాన్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో ఏలూరు నియోజకవర్గం స్త్రీశక్తి విభాగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు....సంక్రాంతిపండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ పోటీలకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే బడేటి చంటి హాజరయ్యారు. ముందుగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలతో మాట్లాడిన ఆయన,వారికిభోగి,సంక్రాంతి,కనుమశుభాకాంక్షలు తెలియజేశారు. సంప్రదాయ పండుగలను, సంస్కృతిని మహిళలు కాపాడుతూ ముందుకు తీసుకెళ్తున్నారని ఆయనఈసందర్భంగా ప్రశంసించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ,తృతీయస్థానాలు సాధించిన మహిళలకు ఎమ్మెల్యేబడేటిచంటి బహుమతులు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేయడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా, సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బడేటి చంటి సతీమణి మీన, ఏలూరు మేయర్ నూర్జహాన్ పెదబాబు, ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, స్త్రీ శక్తి సభ్యులు, మహిళలు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహ భరితంగా, పండుగ వాతావరణంలో సాగింది

# పారిశుద్ధ్యాన్ని పరిశీలించిన విప్ నాయకర్,రామరాజు



**నర్సాపురం, మేజర్ న్యూస్:** పట్టణంలో పలు వీధులలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజులు పరిశీలించారు. సోమవారం ఉదయం దాదాపు పట్టణమంతా కలియతిరి గారు. ప్రజలతో మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణపై అభిప్రాయాలను తీసుకున్నారు. రాబోయే కాలంలో మరింత పటిష్టంగా పారిశుద్ధ్యాన్ని అమలుపరిచేందుకు చర్యలు చేపడతామని, ప్రజలు కూడా చెత్త రోడ్ల పైన వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన డబ్బాలలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, అగ్నికుల క్షత్రియ కన్వీనర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, పాలూరి బాబ్జి, కొప్పాడి నరేష్, మావూరి ఆనంద్, నక్రా నరేష్ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు



**పోడూరు,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు తహసీల్దారు కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యాలయ ఆర్ఐ రాంబాబు భోగి మంటలు వేశారు. గంగిరెద్దులతో, ముగ్గులతో, ఆటపాటలతో ఉత్సాహబారితంగా సిబ్బంది,వీఆర్వోలు సర్వేయర్లు డీలర్లు వారి కుటుంబ సభ్యులతో సహా హాజరై ఎంతో ఉత్సాహంగా ఆనంద భరిత వాతావరణం లో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.

## సంక్రాంతి కోడిపందాలు అపండి : సిపిఎం వినతి



**నరసాపురం,మేజర్ న్యూస్ :** సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు జూదం పేకాట వంటి చెడు సంప్రదాయాలను అరికట్టాలని సిపిఎం పార్టీ బృందం స్థానిక ఆర్డీవో దాసి రాజు కి వినతి పత్రం అందజేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయమైన సంక్రాంతి పండుగలో ప్రజలందరూ ఆనందంగా ఇంటిలపాది బంధుమిత్రులు గ్రామస్తులు అందరూ కలిసి కులమతాలకు అతీతంగా ఆటపాటలతో కలిసి జరుపుకునేది సంక్రాంతి పండుగ అన్నారు. చెడు సాంప్రదాయమైన కోడి పందాలు,జూదం,పేకాట వంటి కార్యక్రమాలు గ్రామ గ్రామాలలో నిర్వహించుకునేందుకు, పందాల బరిలను ఏర్పాటు చేయడం వంటి సన్నాహాలు జరుగుతున్నాయి అన్నారు.

యువతను ప్రజలను సాంప్రదాయం పేరుతో తప్పు దోవ పట్టించే వ్యక్తులపైన, పందేలు, జూదం పేకాట లను నిర్వహించి సొమ్ము చేసుకుంటున్నా వ్యక్తులపైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు పొగాకు నారాయణరావు, బూడిది జోగేశ్వర రావు, వంగసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భీమడోలు మాజీ సర్పంచ్ మంచెం గోపాలకృష్ణయ్య సేవలు అభినందనీయం



**భీమడోలు ,మేజర్ న్యూస్:** భీమడోలు గ్రామపంచాయతీ సర్వతో ముఖాభివృద్ధిలో 25 సంవత్సరాల పాటు సర్పంచ్ గా పనిచేసిన మంచెం గోపాలకృష్ణయ్య కృషి, అందించిన సేవలు అభినందనీయమని, ఇతరులకు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంచెం గోపాలకృష్ణయ్య సర్పంచిగా అందజేసిన సేవలకు గుర్తింపుగా ఆయన కుటుంబ సభ్యులు,అభిమానులు, ప్రముఖులు, ఆయన సంస్కరణార్థం. గ్రామపంచాయతీ ఆవరణలో మూడు సంవత్సరాల క్రితం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అప్పట్లో ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. అదే ఒరవడిని ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ప్రస్తుత సంవత్సరం సోమవారం కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి సత్కరించారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి ఆయన అందజేసిన సేవలను గుర్తు చేసుకొన్నారు. అనంతరం ఆయన సంస్కరణార్థం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 48 మంది పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు మంచెం రవీంద్ర గణేష్, గ్రామ సర్పంచ్, పంచాయతీ అభివృద్ధి అధికారి సునీత మాన్ సింగ్,తనూజ, ప్రముఖులు ఈతకోట సుబ్బారావు,యుగంధర్, మంచెం నాగు పాల్గొన్నారు.

## ముగ్గులు పోటీల విజేతలకు బహుమతులందజేత



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణంలో 15వ వార్డ్ లోని యడ్ల గణేశ్వర రావు సేవా ఫౌండేషన్ ద్వారా యడ్ల తాతాజీ ఆధ్వర్యంలో, కనక దుర్గ ఫ్రెండ్స్ యూనియన్ సమక్షం లోసంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులు పోటీ నిర్వహించిన కార్యక్రమంలో జడ్జిగా న్యాయవాది, వైఎస్ఆర్ సీపీ మహిళా విభాగం నేత కర్రా జయ సరిత పాల్గొన్నారు. ఫస్ట్ ప్రైజ్ గ్రైండర్, సెకండ్ ప్రైజ్ మిక్సీ, థర్డ్ ప్రైజ్ ఐరన్ బాక్స్, 10 మందికి కన్సులేషన్ ప్రైజ స్ చీర,500 రూపాయలు,ముగ్గులు పోటీ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చీర బహుమతీగా ఇవ్వడం జరిగింది.

## డా.శ్రీనివాస్ మృతి చెందడం చాలా బాధాకరం

**– ఎంపీడీవో కిరణ్ కుమార్**



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** కొయ్యలగూడెం మండలం కేంద్రంలో ఉన్నటువంటి పశు వైద్యశాల డాక్టర్ శ్రీనివాస్ ఇటీవల అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని అంకితభావంతో బాధ్యతగా అందరితో సహృదయంగా కలిసిమెలిసి ఉండే శ్రీనివాస్ మృతి చెందడం చాలా బాధాకరమని మండల ప్రజా పరిషత్ అధికారి కే. కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భం గా సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద కె.కిరణ్ కుమార్,వెటర్నరీ సిబ్బందితో కలిసి డాక్టర్ శ్రీనివాస్ చేసినటువంటి సేవలను గుర్తు చేసుకుని, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సహోద్యోగులు,పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**పెదవేగి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం జనవరి, 12వ తేది స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జనవరి 5వ తేదీ నుండి 12వ తేదీ వరకు యువజన అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, అందులో ఆఖరి రోజు, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం దుగ్గిరాల నందున్న సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించినట్లుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి పౌరులు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని,విద్యార్థులు తప్పనిసరిగా చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యావంతులు మారుతున్న చట్టాలపై అవగాహన పొంది,సమాజాన్ని చైతన్య పరచవలసిన బాధ్యత ఉందని,నేడు విద్యార్థులు బాల్యవివాహాలు,ర్యాగింగ్ మాదకద్రవ్యాల వలన ప్రభావితం చెందుతున్నారని,అవసరమైన వారు నేరుగా కానీ లేదా 15100 ద్వారా కాని ఉచిత న్యాయ సేవలు పొందవచ్చును సూచించారు ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీ పి. రత్నరాజు, డెంటల్ కాలేజీ ప్రిన్సిపల్ యన్. స్లీవరాజు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యం. పవన్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## జూద క్రీడలు వద్దు - సాంప్రదాయాలు ముద్దు : సీఐ ఆది ప్రసాద్



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్;** సంక్రాంతి పేరుతో జోధా క్రీడలు నిర్వహించకుండా సంప్రదాయ క్రీడాలను ప్రోత్సహించాలని పట్టణ సీఐ ఆది ప్రసాద్ తెలిపారు పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్ ఆదేశాలతో తాడేపల్లిగూడెం డి.ఎస్పి విశ్వనాథ్ సూచనల మేరకు తాడేపల్లిగూడెం పట్టణంలో కోడి పందాలు, పేకాట, గుండుటా వంటి జూదా క్రీడాలపై పట్టణ సిఐ బోణం ఆది ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సంక్రాంతి ముసుగులో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. కుటుంబ సభ్యులతో సంప్రదాయ బద్ధంగా పండగను నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీల్ కుమార్, మునిసిపల్ కమిషనర్ ఏసుబాబు, పట్టణ ఎస్సై నాగరాజు పాల్గున్నారు.

## ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** ప్రపంచానికి గురువు యొక్క గొప్పతనాన్ని చాటిన వివేకానందుని జీవన సరళి మరవరానిదని ఆరా ఫౌండేషన్ యోగా గురువు కరిబండి రామకృష్ణ తెలియజేశారు. ఉదయం యోగాసనాల అనంతరం వారి శిశు బృందంతో కలిసి వివేకానందునికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వివేకానందుని జీవితంలో జరిగిన పలు ఘట్టాలు సన్నివేశాలని యోగా శిశు బృందానికి తెలియజేశారు. రామకృష్ణ పరమహంసకు శిష్యుడు వివేకానందుకు గల సంబంధ బాంధవ్యాలను వివరించారు. శిష్యుడు ఎలా ఉండాలో వివేకానందుని ద్వారా ప్రపంచం తెలుసుకుంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అపర్ణ ప్రసాద్ సుజాత, రేణుక, పెద్ద బాబు, శివ, ఆరో ఫౌండేషన్ శిశు బృందం పాల్గొన్నారు

## డైమండ్స్ లయన్స్ చే ఆరోగ్య అవగాహనా శిబిరం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** ప్రతి వ్యక్తి సమ తూల్యమైన ఆహారం తీసుకోవాలి శరీరక వ్యాయామం చేయాలని పేరిచర్ల ఫౌండేషన్ చైర్మన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అన్నారు. తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ కోశాధికారి యోగా గురువు లయన్ బడుగు చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత నిత్య యోగా శిబిరంలో లయన్స్ జిల్లా 316జి హంగర్ రిలీఫ్ వీక్ లో భాగంగా చిరుధాన్యాలు పౌష్టికాహారం పై ప్రత్యేక అవగాహనా శిబిరం నిర్వహించి మాట్లాడుతూ జిల్లా లయన్స్ గవర్నర్ ఎన్ వి వి యస్ పాపారావు నాయుడి పిలుపు మేరకు ఆహార అవగాహనా శిబిరం నిర్వహించి ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిన ఆహారం జాగ్రత్తలు పై ప్రత్యేక తరగతులు నిర్వహించమన్నారు. యోగా టీం సభ్యులు ఆధ్వర్యంలో పేదలకు ఆహారం పొట్లాలు అందించారు. లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ డైమండ్స్ సభ్యులు బడుగు చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో జరుగతున్న ఆరోగ్య పరిరక్షణ శిబిరం ద్వారా ఎంతో మందికి మేలు జరుగుతుంది అని శరీరక శ్రమ యోగ నడక,ధ్యానం లాంటివి ప్రతి ఒక్కరూ చేయాలని డైమండ్స్ లయన్స్ తరుపున హెల్త్ డ్రింక్స్ రాగిజావ చిరు ధాన్యాలతో చేసిన ఆహారం అందించారు. ఈ శిబిరంలో పలువురు వైద్యులు యోగ సభ్యులు లయన్స్. వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ముగ్గురి అరెస్టు



**చాట్రాయి, మేజర్ న్యూస్,** మండలంలోని చిత్తపూర్ గ్రామ శివారులో ఆదివారం రాత్రి పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్ చేసినట్లు చాట్రాయి ఎస్సై డి రామకృష్ణ తెలిపారు. వారి వద్ద నుండి 18070 రూపాయలు స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులను తెచ్చిపెట్టే పేకాట కోడిపందాలు వంటి వాటికి దూరంగా ఉండాలని ఎస్సై రామకృష్ణ సూచించారు.

## సిబ్బంది లేక కాళీ కుర్చీలు దర్శనం

**సర్వే పేరుతో సచివాలయం ఖాళీ – పట్టించుకోని ఉన్నతాధికారులు –**



**బుట్టాయిగూడెం: మేజర్ న్యూస్:** సిబ్బంది లేక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. తలుపులు తెరిచి ఉన్న సమాధానం చెప్పే నాధుడు కరువయ్యాడంటు స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలోని అంతర్వేది గూడెం సచివాలయంలో సిబ్బంది లేక ఖాళీ కుర్చీలు వచ్చిన వారిని వెక్కిరిస్తున్నాయి. అధికారులు ప్రజా ప్రతినిధులు ఎవరైనా వస్తారని కూడా లేకుండా సిబ్బంది వదిలిపెట్టి వెళ్లిపోయారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ఎవరు వస్తే మాకు ఎందుకు మా జీతాలు మాకు వస్తున్నాయి అనుకున్నారో ఏమో గాని పట్టించుకునే వారు లేకపోయారు. సచివాలయం మొత్తం చూసిన చాలా సమయం అక్కడే వేచి ఉన్నా ఒక్కరంటే ఒక్కరు కూడా కనిపించకుండా వెళ్లిపోయారు. సచివాలయంలో 8 నుండి సుమారు 11 మంది వరకు సిబ్బంది పని చేస్తున్నప్పటికీ కొంతమంది సర్వేకి వెళ్లిన కనీసం సమాధానం చెప్పడానికి ఒక్క నాధుడైన ఉండాలి కదా అంటూ చెబుతున్నారు.

ప్రజలు వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాల్లో కానీ సచివాలయాల్లోగాని వస్తుంటారు అక్కడ సిబ్బంది లేకపోతే పనులు అవ్వాలంటే ఎలా అవుతాయంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కనీస సమాధానం చెప్పే నాధుడు లేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# స్నేహితులంతా కలిశారు - గురువులతో ముచ్చటించారు






**- రెండోరోజు వేడుకగా ఎస్వీకెపి గోల్డెన్ జూబ్లీ సంబరాలు**

**పెనుగొండ,మేజర్ న్యూస్:** ఎస్వీకెపి కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు పూర్వ విద్యార్థుల మధుర జ్ఞాపకాలతో మరింత ప్రత్యేకంగా నిలిచాయి.చాలా ఏళ్ల తర్వాత స్నేహితులంతా ఒకే వేదికపై కలుసుకుని ఆనందోత్సాహాలతో మురిసిపోయారు. చదువుకునే రోజుల జ్ఞాపకాలు, తరగతి గదుల నవ్వులు అన్నీ ఒక్కసారిగా కళ్లముందు నిలిచాయి.స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గురువులను కలుసుకుని ఆప్యాయంగా ముచ్చటించారు. ఎస్.వి.కె.పి విద్యాసంస్థల స్వర్ణోత్సవ వేడుకలు రెండో రోజు కొనసాగాయి. 6వేల మందికి పైగా పూర్వ విద్యార్థులు హాజరు అయ్యారు. కళాశాల సెమినార్ హాల్ నందు ఉన్నత విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లు పరిష్కారాలు అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సుకు సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి. అప్పారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు కళాశాల అభివృద్ధికి మేనేజ్మెంట్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ ప్రతీ కోర్సును అన్ని కళాశాల కంటే ముందుగా తీసుకొచ్చి ప్రవేశపెట్టడం జరుగుతోందని తెలిపారు. ముఖ్య అతిథులుగా కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తాడి నాగిరెడ్డి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.రామచంద్రరాజు, రీజినల్ జాయింట్ డైరెక్టర్ చప్పిడి కృష్ణ, ఏ.ఎస్.ఎన్.ఎమ్. గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ తంత్రవాది శ్రీనివాస్, శివనడార్ యునివర్సిటి ప్రొఫెసర్ జయదేవ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి వెంకట సూర్యనారాయణ తదితరులు విచ్చేశారు. శివనాడార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జయదేవ్ మాట్లాడుతూ తాను 25 సంవత్సరాల క్రితం ఇదే కళాశాలలో చదివానని ఆ తర్వాత స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా మరలా ఇప్పుడు రావటం ఆనందదాయకంగా ఉందన్నారు. కళాశాల కరస్పాండెంట్ , సెక్రెటరీ డాక్టర్ కలిదిండి రామచంద్రారాజు మాట్లాడుతూ ఉన్నత విద్య ఉపయోగాన్ని వివరిస్తూ విద్యా అనేది కేవలం విషయపరిజ్ఞానాన్ని తెలుసుకోవటానికే గాని సంపాదన మార్గంగా కాకూడదని అన్నారు. జాతీయ కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ డాక్టర్ శ్రీనివాసన్ కీలకోపన్యాసం చేయటానికి ముందు నేను ఇదే కళాశాలలో చదువుకున్న విద్యార్థిగా గర్వపడుతున్నానని 1968 లో మొట్టమొదటి విద్యా విధానం కొఠారి కమిషన్ సూచించిన విద్యా విధానం నుండి 2020 జాతీయ విద్యా విధానం వరకు వచ్చిన మార్పులను సమగ్రంగా వివరించారు. ఇంగ్లీషు లెక్చరర్ మల్లేశ్వరి వందన సమర్పణ గావించారు.తెలంగాణ హైకోర్ట్ అడ్వకేట్ ఇందుగపల్లి రామానుజారావు, విశ్రాంత తెలుగు విభాగ అధిపతి రంకిరెడ్డి రామ్మోహన రావు,కళాశాల పూర్వ విద్యార్థులు అనేకమంది పాల్గొన్నారు.సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.

## ఆదిత్య మొబైల్స్ ప్రారంభోత్సవం



**కొయ్యలగూడెం రూరల్, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ముఖ ద్వారం మైన కొయ్యలగూడెం మండల కేంద్రంలో ఆదిత్య మొబైల్ షాప్ నూతనంగా ఏర్పాటు చేయడం సంతోషించదగిన విషయమని మాజీ ఎంపీపీ మట్టా( సత్తిపండు) సత్యనారాయణ అన్నార ఈ సందర్భంగా సత్తిపండు మాట్లాడుతూ మారుతున్న రోజులకు అనుగుణంగా మొబైల్ ఫ్యూచర్ విధానలు మార్చుకుని సామాన్యులు కూడా కొనుగోలు చేసే విధంగా ఆదిత్య మొబైల్స్ షాపు నందు లభ్యమవుతున్నాయని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ షాపును సందర్శించే యాజమాన్య అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

## అన్న క్యాంటీన్ వద్ద స్వల్ప అగ్ని ప్రమాదం



**ఏలూరుమేజర్ న్యూస్ :** నగరంలోని తంగేళ్లమూడి అన్న క్యాంటీన్ వద్ద ఉన్న కరెంటు స్తంభం వద్ద షార్ట్ సర్క్యూట్తో సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో మంటలు చెలరేగాయి. కరెంటు స్తంభానికి ఉన్న లైటింగ్ వైర్లు, కేబుల్ వైర్లు తెగిపడ్డాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

## యునైటెడ్ కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ యువజనోత్సవ వేడుకలు




**వీరవాసరం,మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద పుట్టినరోజు సందర్భంగా వీరవాసరం యునైటెడ్ కాపు వనిత క్లబ్, వీరవాసరం కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే వేడుకలు జరిగాయి. యువత దేశ అభివృద్ధికి పాటుపడాలని, చెడు వ్యసనానికి, మత్తు పదార్థాలకి దూరంగా ఉండాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండా రామకృష్ణ, డా.బి.లక్ష్మీ కళ్యాణి, కామిశెట్టి విజయలక్ష్మి, కుంచె వేణు, గుండా స్వాతి, అల్లంశెట్టి అన్నపూర్ణ,మల్లిపూడి అరుణ, నామన సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు ట్రాన్స్ ఫార్మర్స్‌ల దొంగల అరెస్ట్




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** తడికలపూడి, జంగారెడ్డి గూడెం, ద్వారకాతిరుమల,టీ నర్సాపురం, ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 22 ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్ దొంగతనాలు కేసుల్లో 40 ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్‌లు దొంగతనాలను పాల్పడిన నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.3,70వేల విలువగల ఆస్తిని స్వాధీన పరుచుకున్నామని ఏఎస్పీ సుస్మిత రామనాథన్ తెలిపారు.

జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఏ ఎస్‌పి సుస్మిత కామవరపుకోట మండలం కెఎస్ రామవరం పరిధిలో వ్యవసాయ పొలంలో రైతులకు చెందిన నాలుగు ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని రాగి వైర్లను దొంగలు దొంగలించుకు పోయారని ఈ నెల 3న తడికలపూడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,ఏఎస్.పి సుస్మిత మార్గదర్శకత్వంలో సిఐ ఎం సుభాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పడింది. ఈ నెల 11న తడికలపూడి ఎస్ ఐ చెన్నారావు,పోలీస్ సిబ్బంది వీరిశెట్టి గూడెం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఈ నలుగురు నిందితులు పట్టుబడ్డారని తెలిపారు నిందితులు కర్ని నాగ శివ,గౌరవరపు దివాకర్ బాబు, మహంకాళి కిషోర్,డొక్కలి సురేంద్ర ను అరెస్టు చేశామని,వారు ఇతర జిల్లా,తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారని తెలిపారు.కేసు దర్యాప్తు చేసిన ఎస్ఐ చెన్నారావును జిల్లా ఎస్ పి శివ కిషోర్ ప్రత్యేకంగా అభినందించా రని ఏ ఎస్ పి సునీత తెలిపారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతీ ప్రదానం




**పాలకొల్లు, మేజర్ న్యూస్:** రాహుల్ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రాహుల్ వృద్ధాశ్రమం ప్రాంగణంలో జరిగిన మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైసిపి పట్టణ అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు, వైసిపి మున్సిపల్ విభాగం అధ్యక్షులు జోగి వెంకటేశ్వరరావు, వైసిపి ప్రచార విభాగం అధ్యక్షులు కెల్లా పెద్ది రాజు, వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, వైసిపి పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు పెచ్చేటి లక్ష్మి విమల, పైలా వరలక్ష్మి, రొక్కాల మేరీ పాల్గొన్నారు.ప్రథమ బహుమతి పావని, ద్వితీయ బహుమతి వెంపటాపు దేవి, తృతీయ బహుమతి సెగ్గ మనోజ్ఞ గార్లు పొందగా పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చీరలు బహుమతులు నగదు అందజేశారు.

## వైసిపి బలోపేతానికి కృషి చేయాలి

**- మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు**



**పోడూరు,మేజర్ న్యూస్:** పోడూరు మండలం తూర్పుపాలెం వైసీపీ క్యాంప్ కార్యాలయం నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆచంట నియోజకవర్గ కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు.ఈకార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి గౌరవ చెరుకూడా శ్రీరంగనాథరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు,నర్సాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు ముఖ్య అధితిలుగా పాల్గొని సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈనెల 25న ప్రతి గ్రామంలోనూ మండల పార్టీ కన్వీనర్లు, గ్రామ పార్టీ కన్వీనర్లును కలుపుకొని గ్రామాల ఇన్చార్జిలతో వెళ్లి సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించి ఆయా గ్రామాలలోని అనుబంధ కమిటీలు గ్రామస్థాయి నుండి మండల స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ కన్వీనర్లు గూడూరి దేవేంద్రుడు, జక్కం చెట్టి చంటి,పిల్లి నాగన్న,నల్లిమిల్లి బాబిరెడ్డి,ఎంపీపీ పోతినీడి వెంకటేశ్వర్లు, సుమంగళి, దంపన బోయిన బాబురావు,చింతపల్లి గురు ప్రసాద్, సుంకర సీతారాం, పోతుమూడి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# సమరానికి సిద్ధమైన కోళ్లు - బరులు




**- కోడి పందాలు రాయుళ్లలో పెరుగుతున్న టెన్షన్**

**చాట్రాయి,మేజర్‌న్యూస్,** కోడిపందాల నిర్వహణ ఆపాలంటూ హైకోర్టు కఠిన ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు అంతకు అవసరమైతే 144 సెక్షన్ ద్వారా కోడిపందాలను నిర్వహించకుండా ఉండేలా ఆదేశాలు జారీ చేసింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి కాళ్లకు కత్తులు కట్టి పందాలు నిర్వహించడం ద్వారా జీవహింస పెరుగుతుందని, అలాగే పందెంబరులలో మద్యం, పేకాట, గుండాట, కోతాట వంటి ఆటల ద్వారా ఆర్థికంగా పలువురు నష్టపోతున్నారని 14 పిటిషన్లు హైకోర్టులో దాఖలు చేయడం జరిగింది. పండగ రోజులు దగ్గర పడుతున్నకొద్దీ పందెం రాయుళ్లలో టెన్షన్ పెరుగుతుంది. కోట్లాది రూపాయలు చేతులు మారే సమయం దగ్గర పడుతుంది. కోర్టు ఆర్డర్లు ఎలా ఉన్నా, పోలీసు అధికారులు నిషేధాజ్ఞ విధించినా పండగ రోజుకు పందెం రాయుళ్ల మాట నెగ్గటం ఖాయమని అందరికీ తెలిసిందే. దీంతో సమరానికి పందెం రాయుళ్లు సై అంటూ యుద్ధానికి మూగ జీవులను సిద్ధం చేస్తున్నారు.

- కోడి పందాలు రకాలు -

మన ఉభయ గోదావరి జిల్లాలలో నిర్వహించే పందాలు నాలుగు రకాలు ఉంటాయి. వీటిలో 1 ముసుగు పందెం, 2 డింకీ పందెం, 3 కత్తి పందెం, 4. కూర పందెం ముసుగు పందెం: ఈ రకం పందాలకు భారీ స్థాయిలో ఒప్పందాలు ఉంటాయి. పందాలకు పేరొందిన బరులలో మన జిల్లాలతో పాటు ఇతర జిల్లా వాసులు సైతం వారు పెంచిన కోడి పై ఉన్న నమ్మకంతో ఒప్పందం కుదుర్చుకుని లక్షల రూపాయల పందెం కలుపుకుని పుంజులను బరిలోకి దింపుతారు. ఈ ముసుగు పందెంలో బరిలోకి ఇరు వర్గాల వారు కోళ్ళను దింపే వరకు కోడి రంగు, సైజు తెలియకుండా సీక్రెట్ గా ఉంచటం ఈ పందెం ఒక్క ప్రత్యేకత అని చెప్పాలి. అందుకే ఈ పందానికి ముసుగు పందెం అనే పేరు వచ్చింది.

- డింకీ పందెం -

ప్రస్తుతం జంతు సంరక్షణ విభాగం వారు కోరుకునే పందాలు ఈ రకమైన పందాలు. కోళ్ల కాళ్ళకు ఎటువంటి ఆయుధాలు కట్టకుండా నిర్వహించే పందాలను ఈ డింకి పందాలు అంటారు. బలమైన కండలు తిరిగిన కోళ్లను పందెం రాయుళ్లు రంగంలోకి దింపుతారు. బరిలో ఉన్న కోళ్ల సామర్థ్యాన్ని బట్టి కోడి కాళ్లకు కత్తులు కట్టరు కాబట్టి గంటల తరబడి ఈ పందాలు ఎంతో ఉత్కంఠగా కొనసాగుతాయి. ఈ పందాలకు కూడా భారీ స్థాయిలోనే ఒప్పందాలు జరుగుతాయి. కోళ్లలోని పోరాట పటిమ చూడాలంటే ఈ పందాలే. అధ్యంతం వినోదంతో పాటు పందెం రాయుళ్ల పెంపకం తీరుతెన్నులు, ఉత్సాహం, పౌరుషం తెలిసేలా ఈ డింకీ పందెం ఉంటుంది.

- కత్తి పందెం - ప్రస్తుతం అన్ని జిల్లాలలో సంక్రాంతి నేపథ్యంలో నిర్వహించే కోడిపందాల బరులలో జరిగే పందాలే కత్తి పందాలు. నిమిషాల వ్యవధిలో కొన్ని బరులలో కోట్లు, మరికొన్ని బరులలో లక్షలు చేతులు మారే పందాలు ఈ కత్తి పందాలు. ప్రస్తుతం సాధారణ బరులలో లక్ష నుండి పది లక్షల వరకు ఒప్పందాల ప్రకారం ఈ పందాలు నిర్వహిస్తారు. రోజుకి 20 పందాలు ఒప్పందం ప్రకారం వేస్తూ ఉంటారు. కోడి కాళ్లకు కత్తులు కట్టి బరుల్లోకి పుంజులను దింపుతారు.

ఈ పందెం డబ్బులు బరులలో ఉన్న వారితో పాటు బరి బయట ఉన్నవారు చేయి మార్చుకునే లోపు లోనే పందెం ముగిసిపోయి, ఓటమి చెందిన వారికి చమటలు పట్టించే పందాలు ఈ కత్తి పందాలు అని చెప్పుకోవాలి. - కూర పందాలు -కోడిపందాల బరుల వద్ద చిన్నపాటి వారు కూడా చిన్న చిన్న పందాలు వేసుకుంటూ ఉంటారు వారి ఓపిక ప్రకారం పెంచుకున్న కోడి సత్తా తెలుసుకోవడంతో పాటు వేల రూపాయల్లో పందెం ఒప్పుకుని పందాలు నిర్వహిస్తారు.

ఈ పందాలలో ఓడిపోయిన కోడిపుంజును అక్కడికక్కడే కాల్చి కూర కోసం తీసుకువెళతారు. అందుకే వీటిని కూర పందాలు అంటారు.

# పేదలకు సహాయం చేయడంలో ఎంతో తృప్తి

**- ఉమర్ అలీషా ట్రస్ట్ చే దుప్పట్లు పంపిణీ చేసిన కాకి లక్ష్మి**



**బుట్టాయిగూడెం , మేజర్ న్యూస్ :** మారుమూల అటవీ ప్రాంతంలోని గిరిజన గ్రామాలలో చలి తీవ్రత నుండి కాపాడుకునేందుకు ఉమర్ ఆలీషా ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి అన్నారు. మండలంలోని పులి రామన్నగూడెం గ్రామంలో ఉమర్ ఆలీషా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద గిరిజన కుటుంబాలకు కాకి లక్ష్మీ చేతులమీదుగా సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకి లక్ష్మీ మాట్లాడుతూ చిన్నారులు వయోవృద్ధులు చలి తీవ్రతను తట్టుకునేందుకు దుప్పట్లు పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ అలీషా ట్రస్ట్ నిర్వాహకురాలు కట్టా లక్ష్మి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సున్నం నాగేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# డా. ఆనంద కుమార్ పింగళికి ప్రతిష్టాత్మక ఉత్తమ పరిశోధకుడి అవార్డు




**విజయవాడ,/తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం లోని ఏ ఎస్ ఆర్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ డా. ఆనంద కుమార్ పింగళి, డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నుండి ప్రతిష్టాత్మక ఉత్తమ పరిశోధకుడి అవార్డును అందుకున్నారు. ఇది హోమియోపతిక్ సమాజానికి ఒక చారిత్రక మైలురాయిగా నిలిచింది. ప్రఖ్యాత వైద్య శాస్త్రవేత్త డా. యల్లప్రగడ సుబ్బారావు జయంతిని పురస్కరించుకుని ఈ నెల 12వ తేదీ సోమవారం విశ్వవిద్యాలయం నిర్వహించిన తొలి పరిశోధన దినోత్సవ వేడుకలలో ఈ అవార్డును ప్రదానం చేశారు. వైద్య, దంత, నర్సింగ్ ఫిజియోథెరపీ సంస్థల నుండి ఎంపికైన 53 మంది విశిష్ట పరిశోధకులలో డా. పింగళి హోమియోపతి విభాగం నుండి ఏకైక అవార్డు గ్రహీతగా నిలిచారు. ఈ అవార్డు ప్రదానోత్సవం విజయవాడలోని డా. ఎన్టీఆర్ విశ్వవిద్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డా. పి. చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డా. వి. రాధిక రెడ్డి, ఏపీ ఎస్ సిహెచ్ఇ ఛైర్మన్ డా. కె. మధు మూర్తి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఉన్నత స్థాయి కమిటీ ఛైర్మన్ జస్టిస్ యు. దుర్గా ప్రసాద్ రావు పాల్గొని పురస్కారాలను అందించారు. ఈ వేడుకలో స్టార్ హాస్పిటల్స్, హైదరాబాద్‌కు చెందిన కార్డియోవాస్కులర్ సర్జికల్ రీసెర్చ్ డైరెక్టర్, ప్రఖ్యాత కార్డియోథొరాసిక్ సర్జన్ డా. లోకేశ్వర రావు సజ్జాకు డా. యెల్లప్రగడ సుబ్బారావు అవార్డును ప్రదానం చేశారు.

## జాతర కమీటీలకు రూ.4 లక్షల సొంత నిధులు ఇచ్చిన ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సామరస్యపూరిత వాతావరణంలో జాతర మహోత్సవాలను నిర్వహించాలని, అమ్మవార్లను ఘనంగా సాగనంపాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. అందుకు అవసరమైన సహాయ సహకారాలను అందించే విషయంలో తానెప్పుడూ ముందుంటానని భరోసా కల్పించిన ఆయన,దానిలో భాగంగానే ఏలూరు నగరంలోని అన్ని జాతర కమిటీలకు ఒక్కొక్కరికి 50వేల రూపాయల చొప్పున మొత్తం 4లక్షల రూపాయల సొంత నిధులను ఎమ్మెల్యే అందించారు. తనవద్దకు విచ్చేసిన వారి నుండి సమస్యలతో కూడిన వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే చంటి, వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని,కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపట్టారు. మరికొన్ని సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సామరస్యపూరితవాతావరణంలో అమ్మవారిని సాగనంపే కార్యక్రమాన్నిఅంగరంగ వైభవంగా, దేదీప్యమానంగా నిర్వహిం చాలని ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులందరికీ ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్తెమ్మ గుడిని స్వాధీనం చేసుకోండి : ఆర్డీవో ఆదేశం



**నరసాపురం, మేజర్ న్యూస్:** మండలంలోని సీతారాం పురం పంచాయతీ రాజుల పాలెంలో గల సత్తెమ్మ గుడిని స్వాధీనం చేసుకుని, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆర్డీవో దాసిరాజు డివిజనల్ పంచాయతీ అధికారి కిరణ్మయి ని ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆ గ్రామానికి చెందిన చెరుకూరి సత్యవర ప్రసాదరాజు కోర్టు ఆదేశాల మేరకు ఆ ప్రాంతంలో ఎటువంటి కార్యక్రమాలు జరగకుండా చూడాలని ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఆర్డీవో ఆ గుడి ప్రభుత్వ స్థలంలో ఉన్నదని, మూడు నెలల లోపు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినందున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి కార్యకలాపాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆదేశాలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆర్డీవో డిఎల్పిఓ కి తెలిపారు.

## ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా బోయిన బాలాజీ



**కైకలూరు,మేజర్ న్యూస్,** స్థానిక మండల పరిధి లోని ,వరాహ పట్నం గ్రామానికి చెందిన బోయిన బాలాజీ జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా నియామకం కావడం జరిగింది. గతంలో ఈయన స్థానిక కైకలూరు మండల బిజెపి ఉపాధ్యక్షులు గాను,మండల బూత్ కమిటీల కన్వీనర్ గాను, మండల కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ ఇన్చార్జిగాను పనిచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అగ్రహారపు వెంకటేశ్వరరావు చేతుల మీదుగా వీరికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది.

తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు తపన చౌదరి, జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు అగ్రహారపు వెంకటేశ్వరరావు తదితర పెద్దలకు మనఃపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఓబీసీ మోర్చా జోనల్ ఇన్ చార్జ్ అయినం బాలకృష్ణ గౌడ్ ,బీ.సీ నాయకులు, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.